నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
చిత్తూరు | తిరుపతి
సోమవారం | 3 ఫిబ్రవరి 2025 | పేజీలు 8


## టీటీడీ బోర్డు ఎక్స్ అఫిషియో సభ్యునిగా దేవాదాయశాఖ కమిషనర్ ప్రమాణ స్వీకారం



**తిరుమల, మేజర్‌న్యూస్:**

టీటీడీ ధర్మకర్తల మండలి ఎక్స్ అఫీషియో సభ్యునిగా దేవాదాయశాఖ కమిషనర్(ఎఫ్ఏసీ) కె.రామచంద్ర మోహన్ ఆదివారం తిరుమల శ్రీవారి ఆలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. కె.రామచంద్ర మోహన్‌కు శ్రీవారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలను అదనపు ఈఓ అందించారు.

### గత ప్రభుత్వంలో మిన్నకున్న పూర్వ సర్పంచ్

# తెలుగు తమ్ముడి భూకబ్జా పర్వం



ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెచ్చిపోతున్న వైనం

బాధితురాలు అధికారుల చుట్టూ ప్రదక్షిణలు



**రేణిగుంట, మేజర్‌న్యూస్:**

శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే గత ప్రభుత్వ హయాం నుండి ఎప్పుడు ఒకే మాట. కూటమి ప్రభుత్వం, తాను అధికారంలోకి వచ్చినప్పుడు నియోజకవర్గ వ్యాప్తంగా భూ కబ్జాలపై ఉక్కు పాదం మోపుతానూ పేద ప్రజల పక్షాన నిలబడతానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీని తూచ తప్పకుండా గడిచిన నెలలోనే అటు నియోజకవర్గ వ్యాప్తంగా, ఇటు మండల వ్యాప్తంగా అక్రమ కట్టడాలపై ఉక్కు పాదం మోపారు. అలా చేస్తునే సొంత పార్టీ మండల స్థాయి నాయకులకు, కార్యకర్తలకు సైతం బహిరంగ హెచ్చరిక చేశారు. తన పేరు, తన వ్యక్తిగత సహాయకుల, తెలుగుదేశం పార్టీ పేరు చెప్పి కానీ ఎవరైనా భూ కబ్జాలకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని ఎన్నికల సమయంలో పలు వేదికలపై బహిరంగంగానే హెచ్చరించిన ఘటనలు. అలా నియోజకవర్గ ఎమ్మెల్యే భూ కబ్జాల విషయంలో పారదర్శక పాలన అందిస్తుంటే ఆయన పేరు, తెలుగుదేశం పార్టీ పేరు చెప్పుకొని కబ్జాకు

మిగతా 2లో



# ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఎర్రబంగారం తవ్వకాలు

### వీఆర్‌ఓ ఫోన్ చేసిన స్పదించని అధికారులు

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:**

సూళ్లూరుపేట మండల, మున్సిపాలిటీ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ భూములపై మట్టి మాఫియా కన్ను పడింది. దీంతో గత కొద్ది రోజులుగా చీకటి పడితే చాలు మాఫియా తమ మిషన్‌ల సహాయంతో లారీలతో దర్జాగా తోలుకొంటూ మూడు పువ్వులు ఆరుకాయులుగా వారి వ్యాపారం సాగుతోంది. దీంతో చెరువులు, ప్రభుత్వ లేఅవుట్, పారెస్టు భూముల్లో ఎర్రబంగారాన్ని తరలిస్తూ సొమ్ము చేసుకొంటున్న సంగతి తెలిసిందే. ఈ విషయం రెవిన్యూ అధికారులకు ప్రజల నుండి సమాచారం రావడంతో సూళ్లూరుపేట తహసిల్దారు నరసింహరావు రెవెన్యూ సిబ్బందితో సమావేశం ఏర్పాటుచేశారు. అనంతరం పట్టణ పరిధిలో ఉన్న జగనన్నకాలనీలో ప్రభుత్వ భూమి అని హెచ్చరిక బోర్డు పెట్టి కొన్ని గంటల గడవక ముందే మట్టి అక్రమార్కుల కన్ను ఆ భూమి మీద పడింది. శనివారం రాత్రి మిషన్ల సహాయంతో ఎర్రబంగారాన్ని ఉన్నారు. పోలూరు సమీపంలో డంప్ చేసే క్రమంలో డ్యూటిలో ఉన్న మహిళా వీఆర్‌ఓ స్థానిక అధికారులకు ఫోన్లు చేసినా కొంత

మిగతా 2లో

## నేడు తిరుపతి నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఎన్నిక



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

తిరుపతి జిల్లాలో నేడు జరగనున్న తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఖాళీగా ఉన్న డిప్యూటీ మేయర్ ఎన్నిక కార్యక్రమ ప్రత్యేక సమావేశానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జెసి సదరు ఎన్నికల నిర్వహణ ప్రిసైడింగ్ అధికారి శుభం బన్సల్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం స్థానిక ఎస్వీ యూనివర్సిటీ సెనేట్ హాల్ నందు నేడు నిర్వహించుటకు జరుగుతున్న డిప్యూటీ మేయర్ ఎన్నికల ప్రత్యేక సమావేశానికి ఏర్పాట్లను జెసి ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వారు మాట్లాడుతూ సెనేట్ హాల్ నందు డిప్యూటీ మేయర్ ఎన్నిక ప్రత్యేక సమావేశం నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. సదరు ప్రత్యేక సమావేశం 11 గంటలకు నిర్వహించనున్న నేపథ్యంలో సంబంధిత కౌన్సిలర్లు ఎక్స్ అఫీషియో సభ్యులు ఉదయం 11 గం.ల కంటే ముందుగా సెనేట్ హాల్ నందు హాజరు కావాలని, సెల్ ఫోన్లు అనుమతి లేదని, రిలేటివ్స్‌కు అనుమతి లేదని, ఐడి కార్డు తప్పనిసరిగా తీసుకుని రావలసి ఉంటుందని ఎన్నికల నిర్వహణ అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, స్మార్ట్ సిటీ జి.ఎం. చంద్రమౌళి, ఎస్ఈ సురేంద్ర, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి బాల కొండయ్య, సెక్రటరీ రాధిక, తహసీల్దార్ భాగ్యలక్ష్మి, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఉత్సవాలకు ప్రకడ్బందీ ఏర్పాట్లు

### ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఒక ప్రణాళిక బద్ధంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు. భద్రత కల్పిస్తున్నట్లు శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 22 వతేదీ నుండి మార్చి మూడవ తేదీ వరకు జరుగుతాయని. ప్రతిరోజు భక్తులకు ఇటువంటి అసౌకర్యాలు కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రత్యేకమైన క్యూలైలును ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రతి భక్తుడు ఈజీగా అర్ధగంటలో దర్శనం చేసుకునే విధంగా ఏర్పాటు చేస్తున్నమని తెలిపారు. క్యూలైన్లలో వేసి ఉన్న భక్తులకు వాటర్ బాటిల్. పాలు. ప్రసాదాలు ఉచితంగా అందిస్తామని తెలిపారు. భక్తులకు టాయిలెట్స్ లు ప్రతి జంక్షన్లో ఏర్పాటు చేస్తున్నమని తెలిపారు. వాహనాలు పార్కింగ్ సంబంధించి స్వర్ణముఖి నదిలో ఏర్పాటు చేసి వాహనాలకు భద్రత కల్పిస్తామని తెలిపారు. అలంకరణ. లైటింగ్. డెకరేషన్‌పై

మిగతా 2లో

## ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఎర్రబంగారం తవ్వకాలు

(మొదటిపేజీ తరువాయి)



మంది అధికారులు స్పందించ లేదని ఆమె ఆవేధన వ్యక్తం చేశారు. శుక్రవారం రాత్రి మంగళం పాడు చెరువు నుంచి కొన్ని లారీలతో వచ్చిన మట్టిని శనివారం లే అవుట్ నుంచి తరలించిన ఎర్రబంగారాన్ని, మిక్స్ చేసి అక్కడ నుండి తరలిస్తుండగా ఆనోట, ఈనోటా పడడంతో స్థానిక అధికారులకు సమాచారం చేరడంతో ఇటు రెవిన్యూ, అటు పోలీసులు వచ్చి ఒక లారీని, ఒక ఇటాచ్ ని పట్టుకుని రెవిన్యూ ఇచ్చిన పిర్యాద మేరకు వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. మట్టి మాఫీయాను కట్టడి చేయాలని స్థానిక తహసిల్దారు తమ సిబ్బందని రాత్రి పూట డ్యూటీలు వేస్తున్నారు. అయిన అక్రమ వ్యాపారాలు ఆగడం లేదు. దీంతో డ్యూటీలో ఉన్న మేము ఇచ్చే సమాచారాన్ని అందుకుని మాకు సహకరిసహకరిస్తే మట్టి మాఫియా భరతం పట్టగలమని అధికారులు పట్టించు కోక పోతే మేము ఏమి చేయలేమని వారు తమ గోడును వినిపిస్తున్నారు.



## మహాశివరాత్రి ఉత్సవాలకు ప్రకడ్బందీ ఏర్పాట్లు

(మొదటిపేజీ తరువాయి)

ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని భక్తులకు కనువిందు చేసే విధంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రతిరోజు శానిటేషన్ సిబ్బందిని ఎక్కువ మందిని ఉపయోగించుకొని పరిశుభ్రంగా ఉండే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. 1500 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. బాల్య వివాహాలు పూర్తిగా అరికట్టి స్వామి వారి కళ్యాణం రోజు పెళ్లి చేసుకునే వధూవరులు సర్టిఫికెట్లు పరిశీలించి చట్టబద్ధత కల్పిస్తామని తెలిపారు. ప్రతి రోజు విఐపిలకు ఒక టైం కేటాయించి దర్శనాలు చేయిస్తామని తెలిపారు. సామాన్య భక్తులకు ప్రతినిత్యం దర్శనాలు ఉంటాయని తెలిపారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు.

## శ్రీవారికి 14 టన్నుల కూరగాయల వితరణ

**పలమనేరు, మేజర్‌న్యూస్:** రథసప్తమి భక్తుల కోసం తిరుమల తరిగొండ వెంగమాంబ అన్నదాన సత్రానికి వడ్డిపల్లి కూరగాయల మార్కెట్ నుండి 14 టన్నుల కూరగాయలను తిరుమల తిరుపతి శ్రీవారి వాహనంలో ద్వారా తరలించారు. కూరగాయల మార్కెట్‌లో తిరుమల దేవస్థానం లారీకి కూరగాయలను నింపి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీవారి సేవకులు కాపుపల్లి రవీంద్రారెడ్డి మాట్లాడుతూ తిరుమలలో రథసప్తమి సందర్భంగా అశేషంగా విచ్చేసే భక్తుల అన్నదానానికి గాను తరిగొండ వెంగమాంబ అన్నదాన సత్రానికి ఈ కూరగాయలు తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డిపల్లి మార్కెట్ యాజమానులు రైతులు సహాయ సహకారాలు అందించి తిరుమలకు తరలించారు.




## రొయ్యలకు వాడే కెమికల్స్ తిన్న రెండేళ్ల పాప

### బాలిక ఆరోగ్య పరిస్థితి విషమం

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని ముట్టెంబాక గ్రామ సమీపంలోని ఆక్వా చెరువుల వద్ద కాపలా ఉంటున్న నరేష్ కుమార్తె ఎం వెంకటమ్మ (2) అనే రెండేళ్ళ చిన్నారి ఆదివారం రొయ్యల చెరువులకు వాడే కెవి ఎకల్స్(గడ్డేమందు) తినేయడంతో పరిస్తితి విషమంగా మారింది. స్థానికుల వివరాల మేరకు చిట్టమూరు మండలం గునపాడు గిరిజన కాలనీకి చెందిన డి నరేష్ పొట్టకూటి కొరకు తన భార్య పిల్లలతో కలసి గత కొంత కాలంగా ముట్టెంబాక గ్రామ సమీపంలోని ఓ రైతుకు చెందిన రొయ్యల చెరువు వద్ద కాపలా ఉంటున్నాడు. ఐతే తల్లిదండ్రులు రొయ్యల చెరువుల గట్టులపై తమ పనిలో నిమగ్నమైన సమయంలో అభంశుభం తెలియని చిన్నారి తన పూరి గుడేసెలో ఓపెన్ చేసి ఉన్న రొయ్యల కెమికల్(గడ్డిమందు) ను తినేసింది. అపస్మారక స్థితిలో పడి ఉన్న తన పెద్ద కుమార్తె గమనించి తల్లిదండ్రులు హుటా హుటీన వాకాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్తితి విషమంగా ఉండడంతో చిన్నారిని గూడూరుకు తరలించారు. పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేని సమాచారం.



# తెలుగు తమ్ముడి భూకబ్జా పర్వం

(మొదటిపేజీ తరువాయి)



పాల్పడిన ఘటన రేణిగుంట మండలంలో చోటుచేసు కుంది. కబ్జా చేసిందంటే ప్రభుత్వ స్థలం కాదు, ఓ నిరుపేదరాలి చిన్న పార్టీ ఇంటి స్థలం. గత ప్రభుత్వాలయంలో మిన్నగుండి ప్రభుత్వం మారాక కొందరు అధికారుల సహకారంతో తెలుగుదేశం పార్టీ పేరు, నియోజకవర్గ ఎమ్మెల్యే పేరు చెప్పుకుంటూ ఈ ఘటనకు పాల్పడ్డ ఘటన రేణిగుంట మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే రేణిగుంట గ్రామపంచాయతీ పరిధిలో వారపు సంత సమీపాన ఉన్న గాంధీనగర్ కాలనీలో నివాసముంటున్న సయ్యద్ షాఖీర్ గత 20 ఏళ్లుగా కూలి పనులు చేసుకుంటూ ఆ ప్రాంతంలో జీవనం సాగిస్తున్నాడు. తనకున్న చిన్నపాటి స్థలంలో రేకుల గుడిసె వేసుకొని సుమారు 15 ఏళ్ల పాటు రేణిగుంట గ్రామ పంచాయతీకి 2011 సంవత్సరం నుండీ 2025 వరకు ఇంటి పన్ను చెల్లిస్తూ ఉంటున్న అతని ఇంటి స్థలంపై కన్నేసిన తెలుగు దేశం పార్టీ, పొరుగు పంచాయతీ మాజీ సర్పంచ్ భూ కబ్జాకు పాల్పడ్డాడు. సుమారు 20 ఏళ్ల క్రితం 1992లో అప్పటి ప్రభుత్వం నిరుపేద ప్రజలకు ఇచ్చిన ఏళ్ల పట్టాలు ఉన్నప్పటికీ 2017 ఎంజాయ్మెంట్ నకిలీ పత్రం తన తల్లి కె సుబ్బమ్మ పేరుమీద సృష్టించి దక్షిణ మధ్య రైల్వే శాఖ అభివృద్ధిలో భాగంగా చెన్నై తిరుపతి నూతన రైలు మార్గమధ్యంకు సంబంధించి షికారి కాలనీ, గాంధీనగర్ కాలనీ, ఏ.ఎన్.ఆర్ కాలనీ ప్రాంతాలనుండి భూసేకరణ చేసింది రైల్వే శాఖ అధికారులు.

**రెవెన్యూ అధికారులు సహకారంతో....** కొంతమంది రెవెన్యూ అధికారుల సహకారంతో నకిలీ ఎంజాయ్మెంట్ పత్రం సృష్టించుకుని ఈ క్రమంలో తన దగ్గర ఉన్న నకిలీ ఎంజాయ్మెంట్ పత్రంతో రైల్వే శాఖ నుండి నష్ట పరిహారంకు అక్షరాల 23,58,866 రూపాయలకు దరఖాస్తు చేసుకోవడంతో బాధితుడికి అతని భార్య ఆయేషా బేగం ఆలస్యంగా గ్రహించారు. ఈ విషయంపై అప్పటినుండి సంబంధిత రైల్వే, మరియు జిల్లా రెవెన్యూ అధికారులు రేణిగుంట తాసిల్దార్ కార్యాలయం చుట్టూ న్యాయం కోసం తిరుగుతున్న ఏ ఒక్కరు పట్టించుకున్న పాపన అనుకోలేదు.

**అధికారుల నిర్లక్ష్యంతో అన్యాయం....** ప్రభుత్వ అభివృద్ధి పనులకు సంబంధించి భూసేకరణ జరిగే విషయంలో సంబంధిత అధికారులు పారదర్శకంగా వ్యవహరించకుండా తుతుమంత్ర విచారణ చేపట్టడంతోనే తనకు ఇలా అన్యాయం జరిగిందని బాధితుడు భార్య ఆయేషా కన్నీటి పర్యయతమవుతున్నారు.

**బాధితులకు బెదిరింపులు...**

దాదాపు 2022 ఏడాది నుండీ రైల్వే లైను పనులు ప్రారంభం వినిపిస్తున్నప్పటి నుండి ఉన్న అతను 2024లో కూటమి ప్రభుత్వ అధికారంలోకి రాగానే కొంతమంది రెవెన్యూ అధికారులను హస్తగతం చేసుకొని గతంలో మండల వ్యాప్తంగా నకిలీ ఎంజాయ్మెంట్ పత్రాలుప్రచారం ఉన్నటువంటి పత్రాలు పెట్టుకుని బాధితులు బెదిరిస్తూ వ్యవహరిస్తున్నాడని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా రైల్వే అధికారులు, రెవెన్యూ అధికారులు, నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి చొరవ చూపి తనకు తన కుటుంబానికి న్యాయం చేయాలని బాధితురాలి కోరుకుంటున్నారు.



Statement showing the beneficiaries wise cheque deposited in the name of presiding officer, LA R&R Authority, Tirupati Region, Tirupati.

| .No | Name of the Pattadar/Enjyoer | Cheque No | Cheque amount deposited in the name | Compensati on Amount (In Rs) |
|---|---|---|---|---|
| 1 | V.Saritha(Died) Anand- Husband- Died Naresh - Son - Alive Aswini - Daughter - Alive | 000434 | Presiding Officer, LA R&R Authority, Tirupati Region, Tirupati | 1389447 |
| 2 | S.Jambu S/o S.Tirupatturu | 000435 | | 729656 |
| 3 | Om Sakthi Temple maintained by Bharathi | 000436 | | 5642180 |
| 4 | Vacant Land Enjoyer Name- K.Subbamma(Died) Legal Heir- K.Bhaskar | 000437 | | 2358866 |
| 5 | Veeran S/o Anjaveeli | 000438 | | 2035620 |
| 6 | N.Vengaiah S/o N.Subramanyam | 000439 | | 1616801 |
| 7 | G.Jayanthi W/o G.Mageswara Rao | 000440 | | 2671208 |
| 8 | N.Madura Veeran S/o N.Suresh | 000441 | | 3336508 |
| 9 | N.Madura Veeran S/o N.Suresh | 000442 | | 2262192 |
| 10 | G.Setu | 000443 | | 5534874 |
| 11 | N.Dhadhipaih | 000444 | | 1757367 |
| | | Total: | | 29334719 |

Rs.2,93,34,719( Rupees Two Crores Nighty Three Lakhs Thirty Four Thousand Seven Hundred and Nineteen Only)

Revenue Divisional Officer
Land Acquisition Officer,
Tirupati

## జర్నలిస్టు హక్కుల సాధనకై ఏపీడబ్ల్యూజేఎఫ్ సమరశీల పోరాటాలకు సిద్ధం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు, సాధనకై ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఏపీడబ్ల్యూజేఎఫ్ సమరశీల పోరాటాలకు సిద్ధంగా ఉందని ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకుడు కవరకుంట్ల జయరాజ్ స్పష్టం చేశారు ఆదివారం చిత్తూరు నగరంలోని రెవెన్యూ భవన్‌లో ఏపీడబ్ల్యూజేఎఫ్, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఏపీ బిజీఏ చిత్తూరు జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జయరాజ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. జర్నలిస్టుల భద్రత కోసం మీడియా కమిషన్ ను ఏర్పాటు చేసి ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సైతం జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేసే జర్నలిస్టులను వర్కింగ్ జర్నలిస్ట్‌లుగా గుర్తించాలని డిమాండ్ చేశారు జిల్లా, రాష్ట్ర స్థాయిలో దాడులు నియంత్రణ కమిటీలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల ఐక్యత, వారి హక్కుల పరిరక్షణ కోసం చిత్తూరు నగరంలో ఫిబ్రవరి నెల చివరి వారంలో నిర్వహించనున్న ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా 4వ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం సభలో ప్రవేశపెట్టిన పలు తీర్మానాలను చర్చించి ఆమోదించారు. ఈ సమావేశాలకు ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రకాష్, ఏపీ బిజీఏ జిల్లా అధ్యక్షుడు చల్లా జయచంద్ర అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని ఏపీడబ్ల్యూజేఎఫ్ చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సలీం, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ కోశాధికారి అక్రమ్ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా చిత్తూరు జిల్లా గౌరవాధ్యక్షుడు సాటి గంగాధర్ వర్కింగ్ ప్రెసిడెంట్ గిరిశేఖర్, కోశాధికారి కృపానందరెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి దినేష్, చిత్తూరు జిల్లా నియోజకవర్గ అధ్యక్షుడు ఆలకుంట కేశవులు, ప్రధాన కార్యదర్శి బాలసుబ్రమణ్యంతో పాటు పలువురు జిల్లా కార్యవర్గ ప్రతినిధులు, చిత్తూరు జిల్లాలోని ఆయా నియోజకవర్గాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లాలోని ఆయా నియోజకవర్గాల కమిటీల అధ్యక్ష, కార్యదర్శులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.



## యూకే నుండి శ్రీవారి సేవకు విచ్చేసిన భక్తురాలిని అభినందించిన టీటీడీ ఈఓ, అదనపు ఈఓ

**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి సేవ కోసం ఖండాంతరాలు దాటి తిరుమలకు విచ్చేసిన రీతూ వక్కలంక అనే మహిళను టీటీడీ ఈఓ జె.శ్యామలరావు, అదనపు ఈఓ సి.హెచ్. వెంకయ్య చౌదరి ఆదివారం అభినందించారు. ఆస్థాన మండపంలో శ్రీవారి సేవకులతో నిర్వహించిన సమావేశంలో ఆమె ఈఓ, అదనపు ఈవోలను కలిశారు.



ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా భక్తులకు టీటీడీ అందిస్తున్న సౌకర్యాలు అద్భుతంగా ఉన్నాయన్నారు. తాను లండన్‌లో ఆర్థిక సలహాదారుగా పనిచేస్తున్నా నని, శ్రీవారి సేవ చేయడానికే యూకే నుండి తిరుమలకు వచ్చానని తెలిపారు. తనకు 30 రోజులు సేవ చేసుకునే అవకాశం దక్కడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు ఆనందం వ్యక్తం చేశారు. అన్న ప్రసాద కేంద్రంలో వేలాదిమంది భక్తులకు టీటీడీ చేస్తున్న అన్న ప్రసాద వితరణ సాధారణ విషయం కాదని, టీటీడీ యంత్రాంగం పక్కా ప్రణాళికతో భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తుండటం అభినందనీయమన్నారు. స్వామిపై భక్తిభావంతో యూకే నుండి తిరుమలకు వచ్చి శ్రీవారి సేవ ద్వారా సామాన్య భక్తులకు విశేష సేవ చేయడం గొప్ప విషయమని ఆమెను ఈవో, అదనపు ఈవోలు అభినందించారు.



## శ్రీవారి సుప్రభాత సేవలో ఐశ్వర్య రజనీకాంత్

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల వేంకటేశ్వర స్వామివారి ఐశ్వర్య రజనీకాంత్ దర్శించుకున్నారు. ఆదివారం వేకువజాము శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండలంలో వేదపండితులు వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

## మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలి



**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరులో భవన నిర్మాణం సందర్భంగా గోడ కూలి మృతి చెందిన పాపయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని భవననిర్మాణ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం జరిగిన ఘటనలో ఇద్దరు భవన నిర్మాణ కార్మికులు వనిప్రదేశంలో గాయపడి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతుండగా వారిలో పాపయ్య మృతి చెందినట్లు తెలిపారు. మృతుని కుటంబానికి ఆర్థిక చేయూత కల్పించాలని డిమాండ్ చేశారు. కుటుంబ సభ్యులకు జీవన భృతికి అందజేయాలని ఆదివారం రోజు సీఐటీయు కార్యాలయంలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో సీఐటీయు భవననిర్మాణ సంఘ నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుండి రావలసిన పథకాలను వెంటనే వారి కుటుంబానికి అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు భవననిర్మాణసంఘం గౌరవాధ్యక్షులు జోగి.శివకుమార్, బి.వి.రమణయ్య, ఎస్.సురేష్, పుట్టా.శంకరయ్య, రఫీ, ఆర్.ఎస్.కె. జిలాని, బి.చంద్రయ్య పాల్గొన్నారు.



## ఇరంగారి పల్లెలో జల్లికట్టు

**పాకాల, మేజర్‌న్యూస్:** మండలంలోని ఇరంగారి పల్లిలో ఆదివారం పెద్దఎత్తున స్థానికులు జల్లికట్టు నిర్వహించారు. స్థానిక గ్రామ ప్రజలు పశువులను అలంకరించి మొదటగా పశువులను ఊరేగింపు నిర్వహించి, డ్రమ్స్ మేళ తలాలతో అలరించారు. ఈ జల్లికట్టు చూడడానికి చుట్టు పక్కల గ్రామస్తులు పెద్ద ఎత్తున రావడం జరిగింది. కోడెద్దులు పట్టడానికి యువకులు పోటీపడ్డారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



## గీత కార్మికులకు మద్యం షాపులు హర్షణీయం

**గూడూరు, మేజర్‌న్యూస్:** ఎన్నికల్లో కల్లుగీత కార్మికులకు మద్యం షాపులు కేటాయిస్తామని ఇచ్చిన హామీని తుచ తప్పకుండా కూటమి ప్రభుత్వం అమలపరుస్తూ ప్రకటన జారీ చేసింది. 5వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఎఇఎస్ ఊహ కల్లుగీత కార్మికులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. గూడూరు, బాలాయపల్లి, ఓజిలి కేంద్రాలుగా మద్యం షాపులను ఈడిగ కులాలకు కేటాయించారని తెలిపారు. ఫిబ్రవరి 5వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.



# తిరుమలలో రథసప్తమికి విస్తృత ఏర్పాట్లు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో ఫిబ్రవరి 4వ తేది మంగళవారం రథసప్తమి పర్వదినానికి టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేపడుతోంది. ప్రతి సంవత్సరం మాఘ మాసంలో సప్తమినాడు మలయప్పస్వామివారు 7 ప్రధాన వాహనాలపై ఊరేగి భక్తులను అనుగ్రహిస్తారు. వాహనసేవలు తిలకించేందుకు వచ్చే భక్తులు చలికి, ఎండకు, వర్షానికి ఇబ్బందులు పడకుండా నాలుగు మాడ వీధుల్లోని గ్యాలరీల్లో జర్మన్ షెడ్లు ఏర్పాటు చేశారు. శ్రీవారి భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, తాగునీరు అందించేందుకు గ్యాలరీల్లో ఫుడ్ కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఇక్కడ భక్తులకు టీ, కాఫీ, పాలు, మజ్జిగ, మంచినీరు, సాంబారన్నం, పెరుగన్నం, పులిహోర, పొంగలి అందిస్తారు. వాహనసేవలను తిలకించేందుకు వీలుగా ఎల్ఇడి స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే ఆలయ మాడ వీధులను రంగవల్లులతో అందంగా తీర్చిదిద్దారు. ఎండలో నడిచేందుకు ఇబ్బంది పడకుండా వైట్ పెయింట్ వేశారు. భక్తులకు భద్రతాపరంగా ఇబ్బందులు లేకుండా టీటీడీ నిఘా, భద్రతా సిబ్బంది, పోలీసులు, ఎస్‌పిఎఫ్ సిబ్బంది, ఎన్‌సిసి క్యాడెట్లు సేవలందిస్తారు. మాడ వీధుల్లోని గ్యాలరీల్లో భక్తులకు అందుతున్న సౌకర్యాలను పర్యవేక్షించేందుకు సీనియర్ అధికారులకు విధులు కేటాయించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులు వీక్షించేందుకు వీలుగా ఎస్వీబీసీలో వాహనసేవలను ప్రత్యక్షప్రసారం చేస్తారు.





## విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులుగా చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ప్రమాణ స్వీకారం

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ఉమ్మడి చిత్తూరు, తిరుపతి జిల్లాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులుగా నియమితులైన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జననేత జగనన్న ఆదేశాల మేరకు జిల్లా పదవులు స్వీకరించిన వారంతా కష్టపడి పోరాడాలన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి నాయకత్వంలో మనమంతా ఐక్యతతో పోరాడితే పోయేదిఏమీ లేదని, పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. పార్టీలో ఎవ్వరికి ఎక్కడ ఇబ్బంది కలిగినా జిల్లా నాయకత్వం మొత్తం అక్కడకు వస్తుందని, ఆ ధైర్యంతో ప్రతి ఒక్కరు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. గత ప్రభుత్వంలో ఏ ఇంటికెళ్లినా జగనన్న సంక్షేమ పథకాలు కనిపించేవని, ఇప్పుడు ఎవ్వరిని కదిలించినా సరే మేము మోసపోయామన్న మాటలు తప్ప ఇంకేమీ వినిపించడం లేదన్నారు. అంతకు ముందు పెద్దిరెడ్డి, భూమనలతో కలసి మహానేత వైఎస్.రాజశేఖర్ రెడ్డిల విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.



# తపాలా జీవిత బీమాను సద్వినియోగం చేసుకోండి

**రోడ్డు ప్రమాదంలో మృతి చెందన కుటుంబానికి**
**రూ.6,47,581 అందజేత**
**శ్రీకాళహస్తి సబ్ డివిజన్ తపాలా శాఖ ఇన్‌స్పెక్టర్ బాలాజీ**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలు తపాలా శాఖ జీవిత బీమాను ప్రతి ఒక్కరు సద్విని చేసుకోవాలని శ్రీకాళహస్తి సబ్ డివిజన్ తపాలా శాఖ ఇన్స్పెక్టర్ బాలాజీ తెలిపారు. ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి మండలం చల్లపాలెం గ్రామానికి చెందిన వంకాయల పాటి హర్షవర్ధన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. ఇతను చల్లపాలెం బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్‌లో తపాలా జీవిత బీమాను తీసుకొని ఏడాదికి రూ. 72 వేలు చొప్పున మూడు సంవత్సరాలు చెల్లించారు. దురదృష్ట వశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించారని చెప్పారు. దీనిపై తపాలా శాఖ డెత్ క్లైమ్‌కి సంబంధించి రూ. 6,47,581 లక్షలు మంజూరు చేసిందని వివరించారు. ఈనేపథ్యంలో శనివారం మృతిని తల్లి వంకాయలపాటి మాయాదేవికి మంజూరు మెమో అందజేసినట్లు చెప్పారు. దేశంలో మొట్ట మొదటిగా ఇన్సూరెన్స్‌ను తపాలా శాఖ ఫిబ్రవరి 1884న ప్రారంభించిందని పేర్కొన్నారు. ఇప్పటికీ 141 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. ఇతర ఇన్సూరెన్స్ సంస్థలు కన్నా తపాలా జీవిత బీమా తక్కువ ప్రీమియం. ఎక్కువ బోనస్ అందిస్తుందని అన్నారు. పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పిఎల్ఐ గ్రామీణ తపాల జీవిత బీమా ఆర్పిఎల్ఐ గురించి తమ గ్రామాల పరిధిలో ఉన్న బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్‌లకు వెళ్లి తమ సిబ్బందిని సంప్రదిస్తే పూర్తి వివరాలు అందిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో తపాలా శాఖ అధికారులు కుషిత్ బేగం, వాసుదేవ, మురళి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.









# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే గురుజాల

**- నరిగపల్లి పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్: గ్రామాల అభివృద్ధే.. నిజమైన అభివృద్ధి అని రాష్ట్రం లోని కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తోందని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. ఆదివారం చిత్తూరు నగరపాలక సంస్థ 12వ వార్డు పరిధిలో రూ.80 లక్షల విలువైన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. నరిగపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తాను ఎన్నికల సమయంలో పర్యటించినప్పుడు గ్రామస్తుల విద్యుత్ సమస్యను తన దృష్టికి తీసుకువచ్చారని.. సమస్యను ఇదివరకే పరిష్కరించినట్లు చెప్పారు. నీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామని.. అవసరమైతే రానున్న వేసవిలో అదనపు ట్యాంకర్లు ఏర్పాటు చేయడానికి నగరపాలక అధికారులకు ఆదేశాలిస్తామన్నారు. గ్రామస్తులంతా కలిసికట్టుగా ఉండి అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఉన్న అంగన్వాడి భవన స్థానంలో కొత్త అంగన్వాడీ భవనం నిర్మాణానికి గ్రామస్తులంతా కలిసి నిర్ణయించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని అభివృద్ధి పనులు చేసుకోవాలని, ఇందుకోసం అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రస్తుతం బీసీ కార్పొరేషన్ తో పాటు, ఇతర కార్పొరేషన్లకు నిధులు విడుదల చేయడం జరిగిందని, రాయితీ రుణాల కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆదివారం నాటి కార్యక్రమాల్లో భాగంగా ఎమ్మెల్యే, మేయర్ ఎస్ అముదతో కలిసి గోపాలపురం గ్రామం లో సిమెంట్ రోడ్డు కాలువ, నరిగపల్లి ఎస్టీ కాలనీలో సిమెంట్ రోడ్డు కాలువ, నరిగపల్లిలో సిమెంట్ రోడ్డు, అంగన్వాడి భవనం, ఎస్సీ కాలనీలో సిమెంటు రోడ్డుకు భూమి పూజ చేశారు. అనంతరం నరిగపల్లి వద్ద ఎన్పీఎల్ నైట్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసేపు బ్యాటింగ్ చేసి అలరించారు. కార్యక్రమంలో చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, తెదేపా నాయకులు చంద్ర ప్రకాష్, వెంకటేష్ యాదవ్, రవి నాయుడు, గోపి, రాజా నాయుడు, సేటు, ప్రభాకర్, ఉమ్మడి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

### శిరిడి సాయిబాబా ఆలయ వార్షికోత్సవ

# పూజల్లో ఎమ్మెల్యే అమర్ దంపతులు

**పలమనేరు మేజర్‌న్యూస్:** నియోజకవర్గం గంగవరం మండలంలోని శ్రీ శిరిడి సాయిబాబా ఆలయ వార్షికోత్సవ పూజలలో పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి, ఆయన సతీమణి రేణుకా రెడ్డి ఆదివారం పాల్గొన్నారు. ఆలయ నిర్మాణం జరిగి 26 వసంతాలు పూర్తి కావచ్చిన సందర్భంగా నిర్వాహకులు ఆలయంలో ప్రత్యేక హెూమాలు, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన పూజలలో వారు పాల్గొని స్వామిని దర్శించుకున్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగాను, ఆనందంగాను ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ పూజా కార్యక్రమాలలో పలమనేరు బాలాజీ కోపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్.వి. బాలాజీ, మాధవి, గంగవరం మండలం సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, వి.కోట సీనియర్ నాయకులు రాంబాబు, యువ నాయకులు గిరిధర్ గోపాల్, మురళి, నదీమ్ తదితరులు పాల్గొన్నారు.



# శివయ్య సేవలో కాణిపాకం ఈఓ పెంచల కిషోర్

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం కాణిపాకం కార్యనిర్వహణాధికారి పెంచల కిషోర్ విచ్చేశారు. వారిని దేవస్థానం ప్రోటోకాల్ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు.





# డ్రోన్‌తో పోలీసు వ్యవస్థకు మరింత అదనపు సాంకేత పరిజ్ఞానం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు తిరుపతి ఎం.ఆర్.పోలీస్ గ్రౌండ్ మైదానంలో పోలీస్ సిబ్బందికి డ్రోన్ పై శిక్షణలో మెలకువలు నేర్పుతూ శిక్షణ ఇస్తున్నారు. మొదటి బ్యాచ్ శిక్షణ పూర్తి అయిన అనంతరం రెండో బ్యాచ్ కి ప్రస్తుతం శిక్షిణ ఇస్తున్నారు. ఇప్పటికి నాలుగు రోజులుగా డ్రోన్స్ శిక్షణ విజయవంతంగా కొనసాగిస్తున్నారు,డ్రోన్ వలన పోలీసు కు మరింత అదనపు సాంకేత పరిజ్ఞానం అందుబాటు లోకి రానుందని నేర నిరోధరణలో ముఖ్యపాత్ర పోషిస్తున్న డ్రోన్ వల్ల నేర స్థలానికి వీలైనంత తొందరగా సిబ్బందిని పంపించేందుకు అవకాశం ఉందని పోలీసు వర్గాలు తెలుతున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పరిపాలన జె . వెంకట్రావు, వినోద్ కుమార్ సీఐ సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# కిడ్నీ బాధితుడికి సీఎం సహాయనిధి నుండి ఆపన్నహస్తం

**- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చొరవ**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** కిడ్నీ సమస్యతో బాధపడుతున్న యువకుడికి చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అండగా నిలిచారు. ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ప్రత్యేక సాయం అందించారు. చిత్తూరు కట్టమంచికి చెందిన కెపి చందు గత కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు. సర్జరీ నిమిత్తం లెటర్ ఆఫ్ క్రెడిట్ ని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధి కార్యాలయానికి పంపారు. స్పందించిన సీఎంఆర్ఎఫ్ కార్యాలయం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 6.62 లక్షల ఎల్ఓసి చెక్కును మంజూరు చేసింది. చెక్కును ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ బాధితుడికి పంపిణీ చేశారు. తన వైద్య అవసరాలకు మర్చిపోలేని సహాయం చేసిన సీఎం చంద్రబాబు నాయుడు కి, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్కి బాధితుడు కేపీ చందు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# నామాలు కాలువలో లభించిన కలియుగ దైవం వేంకటేశ్వర స్వామిపాదాలు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** సాక్షాత్తు శ్రీవారు స్నానం చేసి నామాలు ధరించిన కాలువ దగ్గర ఆదివారం పురాతన విగ్రహం బయటపడింది. ఈ యొక్క విగ్రహానికి స్వామి వారు పాదాలు స్పష్టంగా కనపడుతూ ఉండడంతో మంగళవారం ప్రత్యేక పూజలు చేయనట్లు నడవలూరు గ్రామస్తులు తెలిపారు. తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలంలోని నడవలూరు నెన్నూరు పంచాయతీల మధ్య ఉన్న శ్రీవారు స్నానం చేసి నామాలు ధరించిన నామాల కాలవ దగ్గర ఆదివారం పురాతన విగ్రహం బయటపడింది. ఈ యొక్క విగ్రహానికి స్వామివారి పాదాలు స్పష్టంగా ఉండడంతో మంగళవారం రథ సప్తమి పర్వ దినాన్ని పురస్కరించుకొని ఉదయం 6 గంటలకు నామాల కాలువలో పుణ్య స్నానాలు ఆచరించి స్వామి వారి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేయనున్నట్లు నడవలూరు కృష్ణమూర్తి స్వామి తెలిపారు. భక్తులందరూ ఈ యొక్క పుణ్య స్నానాలలో పాల్గొని స్వామి వారు పూజల్లో పాల్గొనాలని కోరారు.



# కుంభాభిషేకంలో పాల్గొన్న ఎమ్మెల్యే భానుప్రకాష్

**నగరి, మేజర్‌న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలో నున్నటి వంటి మాణిక్య ఏకాంబర కుప్పం నందు శ్రీ మాణిక్య వినాయక స్వామి ఆలయ కుంభాభిషేకం కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ అనంతరం ఆయనకు పట్టు వస్త్రాలతో తల పాగా కట్టి కుంబాబిషేక కలశ బిందతో చేతిలో పెట్టీ ఘనస్వాగతం పలికారు.



# శ్రీ కాళహస్తీశ్వరుడు సేవలో ఎండోమెంట్ కమిషనర్ రామచంద్ర మోహన్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ ఆదివారం కుటుంబ సభ్యులతో విచ్చేశారు. వారిని దేవస్థానం కార్యనిర్వాణాధికారి టి.బాపిరెడ్డి స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటీ ఈవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఈఈ మురళీధర్, ఏ.ఈఓ లోకేష్ రెడ్డి, ప్రోటోకాల్ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్. దేవస్థానం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# పెళ్లికళ వచ్చేసిందే బాలా....

**మాఘమాసమా ...**
**మంచి ముహూర్తమా...**
**బంగారు షాపులు , బట్టల దుకాణాల్లో లక్షల్లో వ్యాపారాలు**
**కళ్యాణ మండపాలు లేక హెూటల్ లలో పెళ్లిళ్లు**
**పురోహితులకు యమ డిమాండ్**



మన పురాతన సాంప్రదాయ ప్రకారం వధూవరుల జాతకాలను పరిశీలించి వారిద్దరికీ అనుకూలమైన తేదీలను పెళ్లి ముహూర్తంగా నిర్ణయిస్తారు. అయితే అందరికీ అనుకూలంగా ఉండే కొన్ని పెళ్లి వేడుక తేదీలు ఇక్కడ ఉన్నాయి. ఈ తేదీల్లో వివాహం ఏ వ్యక్తికి అయినా శుభం కలుగజేస్తుందని పండితులు సూచిస్తున్నారు. అందరూ ఎదురుచూస్తున్న పెళ్లిళ్ల సీజన్ రానే వచ్చేసింది. మాఘమాసం ఎప్పుడు వస్తుందో అంటూ వేచి ఉండేవారి ఎదురు చూపులు చూసే వధూవరులు వారి తల్లి దండ్రులు ఫలించేలా మంచి ముహూర్తాలను వచ్చేశాయి. జనవరి 30 నుంచే మంచి ముహూర్తాలున్నాయని పండితులు చెబుతున్నారు.

**మాఘమాసం లో భలే మంచి ముహూర్తాలు**

పెళ్లిళ్ళ కు చక్కటి ముహూర్త బలం ఉండే నెల ఏదీ అంటే ఎవరైనా ఠక్కున చెప్పేది మాఘమాసమే. ఈ మాసంలో ఉన్న బలమైన ముహూర్తాలు మరే మాసంలో ఉండవని పండితులు, పురోహితులు, శాస్త్రాలు చెబుతున్నారు. అందుకే ఈ మాసానికి అందరూ అంతటి ప్రాధాన్యత ఇస్తారు. ఈ మాసంలో బలమైన ముహూర్తాలలో పెళ్లిళు చేసుకుంటే ఆ దాంపత్య జీవితం నిండు నూరేళ్లతోపాటు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉంటారని పురోహితులు చెబుతుంటారు. ఈ జనవరి నెల 30 న మాఘమాసం ప్రారంభమై ఫిబ్రవరి 27తో ముగియనున్న ఈ మాఘమాసంలో ఏకంగా 11 మంచి ముహూర్తాలు ఉన్నాయి. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో వేలాది జంటలు మూడుముళ్ల బంధంతో ఒక్కటి కానున్నారు వివాహ బంధం లోని అడుగు పెట్టేందుకు యువతీ యువకులు సిద్ధమవుతుండగా, వివాహ వేడుకలకు కల్యాణ మండపాల యజమానులు, పురోహితులు, క్యాటరింగ్, హెూటల్స్ పూలమండపాల వారు ఎవరి పనిలో వారు బిజీ బిజీ అయ్యారు.

**కల్యాణ మండపాలకు డిమాం?**

ప్రపంచంలోనే పేరుగాంచిన దేవాలయాల్లో ఒక్కటైన తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి పాదాల చెంత తిరుపతి పట్టణంలో ,తిరుచానూరు శ్రీ పద్మావత వారి అమ్మవారి దగ్గర పలు కల్యాణ మండపాలకు పట్టణాల్లో ప్రైవేటు కల్యాణ మండపాలు భలే డిమాండ్ ఉంది, హెూటళ్లు లాడ్జి ,గదులు దాదాపు బుక్కయ్యాయి కల్యాణ మండపాలను అలంకరించే పనిలో నిమగ్నమయ్యారు. పూలమండపాల అలంకరణలు వేలల్లో పలుకుతున్నాయి.

పురోహితులు,
షామి యానా, కారు
ట్రావెల్స్, ఫొటో, వీడియోగ్రాఫర్లు వారి సేవలకు ధరలు కూడా పెంచేశారు.

**ఇదీ మాఘమాసం విశిష్టత**

ఉత్తరాయన పుణ్యకా లంలో వచ్చే అత్యంత పవిత్రమైన మాసంలో పౌర్ణమినాడు చంద్రుడు ముఖ నక్షత్రంలో సంచరించడం వలన దీనిని మా అంటారు. మాఘం అంటే పాపాలను పోగొట్టేది అని అర్థం. కార్తీక స్నానా ప్రాముఖ్యత ఉంటుందో మాఘస్నానానికి అంతే ప్రాముఖ్యత ఉంటుంది. భక్తి కార్యాలకు అనువైనది. సూర్యారాధన ఎంతో ముఖ్యమైనదిగా చెబుతారు.

**ముహూర్తాల తేదీలు:**

ఈ మాఘమాసంలో జనవరి 30 మొదలై, ఫిబ్రవరి నెల 2, 7, 8, 14, 15, 11 22, 23 తేదీల వరకు మంచి ముహూర్తాలు ఉన్నాయని పురోహితులు చెబుతూ ఈ మాసంలో హడావుడిగా తేదీలు నిర్ణయించుకుని ఆయా రోజుల్లో పెళ్లిళ్లు చేయడం అవుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**– తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్**

## మేల్మరువత్తూరు సిద్ధులు పీఠానికి 10 టన్నుల కాయగూరల వితరణ

**నగరి, మేజర్‌న్యూస్:** తమిళనాడులోగల మేల్మరుత్తూరు ఆదిపరాశక్తి ఆలయానికి 'ఆడిపురం శక్తిమాల' పర్వదిన ఉత్సవాల సందర్భంగా చిత్తూరు జిల్లా నగరి, తిరుపతి జిల్లా తిరుపతి పుత్తూరు, పరిసర ప్రాంతా ఆదిపరాశక్తి భక్తులచే సుమారు 10 టన్నుల కాయగూరలు మేల్మరువత్తూర్ సిద్దుల పీఠము లో జరుగు ప్రతిరోజు అన్నదాన కార్యక్రమనకు తిరుపతి ఇందిరా ప్రియదర్శిని మార్కెట్ నుండి సుమారు పది టన్నుల కాయగూరలు మార్కెట్లోని దాతలు, ఓం శక్తి భక్తులు, పరిసర ప్రాంత ఆదిపరాశక్తి మందిర భక్తుల సహకారంతో మేల్మరువత్తూరునకు లారీలో కాయ గూరలు పంపడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంగాధరంగారు ఆధ్వర్యంలో తిరుపతి ఇందిరా ప్రియదర్శిని మార్కెట్ కాయగూరల యజమానుల ప్రతి ఒక్కరి సహకారంతో కాయగూరలు పంపడం జరిగినది. తిరుపతి ,పుత్తూరు నగిరి, కుప్పం ఆదిపరాశక్తి మందిర అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.



## పట్టణంలో తాగునీరు సరఫరాకు అంతరాయం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలో శ్రీకాళహస్తి పట్టణ ప్రజలు పట్టణంకు నీటి సరఫరా చేయు పెద్ద పైప్ లైన్ 800 జిఆర్.పి మద్రాసు రోడ్డు చిలక మహాలక్ష్మి గుడి వద్ద మరమ్మతులుకు గురి కావడం జరిగింది. శ్రీకాళహస్తి పట్టణ ప్రజలకు సోమవారం, సోమవారం నీటి సరఫరాకు ఆలస్యం జరుగుతుందని మున్సిపాలిటీ కమిషనర్ గిరికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైప్ లైన్ డామేజ్ త్రాగునీరు లీక్ అవుతున్నది. సోమవారం మధ్యాహ్నం నీటి సరఫరా పునరుద్ధరించడం జరుగుతుందని తెలియజేశారు. శ్రీకాళహస్తి పట్టణ ప్రజలు గుర్తించి సహకరించ వలసిందిగా కోరారు.

## కాణిపాకం ఆలయంలో నేటి పూజలు, ఆర్జిత సేవకార్యక్రమలు

**ఐరాల, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్ర మైన కాణిపాకం స్వయంభూ శ్రీ వర సిద్ధి వినాయక స్వామివారి దేవస్థానంలో 2025 ఫిబ్రవరి 3 వతేది సోమవారం వేకువ జాము నుంచే భక్తులు సౌకర్యార్థం వివిధ రకాల పూజలు, ఆర్జిత సేవ కార్యక్రమలు నిర్వహిస్తున్న ట్లు ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్ తెలిపారు. అందులో భాగంగా(1). వేకు వజామున 4:00 గంటల నుంచి ఉచిత దర్శనం, 100 రూపాయలు శీఘ్ర దర్శనం, 150 రూపాయలు అతిశీఘ్ర దర్శనం, 500 రూపాయలు అశ్వరచన, 1000 రూపాయలు ప్రత్యేక అశ్వరచనం, తదితర దర్శన భాగ్యం భక్తులకు స్వామి వారి దర్శన భాగ్యం కల్పించ నున్నారు. (2). వేకువజామున 4 :00 గంటల నుంచి 5 :00గంటల వరకు గోపూజ, సుప్రభాత సేవ, బిందె తీర్థం వంటి సేవలు నిర్వహించనున్నారు. (3). నిజరూప దర్శనం.. వేకువజామున5 గంటలనుంచి 5:30 గంటల వరకు ఉదయం7:00 గంటల నుంచి 7 :30 గంటల వరకు, 8:30 గంటల నుంచి 9:00 గంటల వరకు,10:30 గంటల నుంచి 11:00 గంటల వరకు, సాయంత్రం 4:30 గంటల నుంచి 5:00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుంది. (4). పంచామృత అభిషేకం: వేకువజామున 5:30 గంటల నుంచి 6:00 గంటల వరకు ఉదయం 9:00 గంటల నుంచి 10:00 గంటల వరకు,ఉదయం 11:00గంటల నుంచి 12 :00గంటల వరకునిర్వహించనున్నారు. (5). సహస్రనామార్చన.. ఉదయం 6:00 గంటల నుంచి 6:30 గంటల వరకు నిర్వహించనున్నారు. (6). మహా హారతి... ఉదయం 6:30 గంటల నుంచి 7:00 గంటల వరకు నిర్వహించనున్నారు.( 7). పాలాభిషేకం.. ఉదయం 7:30 గంటల నుంచి 8:00 గంటల వరకు,సాయంత్రం 5:45 గంటల నుంచి 6:15 గంటల వరకు నిర్వహించనున్నారు. (8). సర్వదర్శనం: ఉదయం 8:00 గంటల నుంచి 8 :30 గంటల వరకు, ఉదయం10:00 గంటల నుంచి 11:00 గంటల వరకు, మద్యాహ్నం 12:00 గంటల నుంచి సాయంత్రం 4 :30 గంటల వరకు, రాత్రి 6:30 గంటల నుంచి రాత్రి 9:00 గంటల వరకు నిర్వహించను న్నారు. (9). సత్య ప్రమాణాలు: సాయంత్రం 5:00 గంటల నుంచి 5 :15 గంటల వరకు నిర్వహించనున్నారు. (10). ఆలయ శుద్ధి కార్యక్రమం: సాయంత్రం 5 :15 గంటల నుంచి 5:45 గంటల వరకు నిర్వహించనున్నారు. (11). హారతులు:- సాయంత్రం 6:15 గంటల నుంచి 6: 30 గంటల వరకు నిర్వహించనున్నారు. (12).ఉంజల్ సేవ:-రాత్రి 7:00 గంటల నుంచి 7: 30 గంటల వరకు ప్రధాన ఆలయంలో కళ్యాణ వేదిక వద్ద నిర్వహించనున్నారు.



(13) ఏకాంత సేవ : రాత్రి 9 :00 గంటల నుంచి 9 30 గంటల వరకు ప్రధాన ఆలయంలో కళ్యాణ వేధికవద్ద నిర్వహించనున్నారు. (14).స్వామి వారి కళ్యాణం:- ప్రధాన ఆలయంలో కళ్యాణ వేదిక వద్ద ఆలయ అర్చకులు స్వామివారి కళ్యాణం నిర్వహించనున్నారు. (15). కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి అనుబంధ ఆలయాలు అయిన మరగ దాంబిక సమేత శ్రీ మణికంటేశ్వర స్వామి వారి ఆలయం, శ్రీ దేవి పేరిందేవి సమేత శ్రీ వరదరాజులు స్వామి వారి వంటి ఆలయాల్లో వేకువజామున నుంచి రాత్రి వరకు అభిషేకాలు, అలంకరణలు, నిత్యపూజలు, నిర్వహించి భక్తులకు దర్శ నం భాగ్యం కల్పించనున్నారు.(16). సుదర్శన హెూమం: శ్రీ వరదరాజులు స్వామి వారి ఆలయంలో ఉదయం 9 గంటలకు ఆలయ అర్చకులు సుదర్శన హెూమం నిర్వహించనున్నారు. (17). రాహుకేతు పూజలు,శ్రీ మణికంటేశ్వరుని స్వామివారి ప్రత్యేక అలంకరణ పూజలు... శ్రీ మణికంటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి ప్రతి రోజు ఉదయం 9 :00గంటలకు ఆలయ అర్చకులుచే ప్రత్యేక అభిషేకాలు,అలంకరణలు, నిర్వ హించనున్నారు. (18).రాహుకేతు పూజలు:- శ్రీ మణికంటేశ్వర ఆలయంలో ఉన్న శ్రీ రాహుకేతు మండపంలో ప్రతి రోజు రహుకాలం లో రాహుకేతులకు శాస్త్రోక్తంగా ప్రత్యేక అలంకరణ చేసి, రాహుకేతు పూజలు నిర్వహిం చనున్నారు. పలువురు భక్తులు మరిన్ని వివరాలు కోసం దేవస్థానం 08573-281540 టెలిఫోన్ నెంబరును సంప్రదించాలని ఆలయ ఈఓ కోరారు.

## శ్రీకాళహస్తి ఆర్టీసీ ఇన్ ఛార్జి డీఎంగా మునిచంద్రయ్య



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపో ఇన్ ఛార్జి మేనేజర్‌గా టి మునిచంద్రయ్యను నియమించారు. ఈ మేరకు ఆయన ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. శ్రీకాళహస్తి డిపో మేనేజరుగా పని చేస్తున్న రాజవర్ధన్ రెడ్డి నాలుగు నెలల కిందట పదవీ విరమణ పొందారు. దీంతో ఈ బాధ్యతలను తిరుపతి డిపో మేనేజరు బాలాజీకి అప్పగించారు. బాలాజీని తిరుపతి డిపోకే పరిమితం చేసి. రీజనల్ మేనేజరు కార్యాలయంలో పని చేస్తున్న టి.మునిచంద్రయ్యకు శ్రీకాళహస్తి డిపో బాధ్యతలు అప్పగించారు. ఇన్ఛార్జి డిపో మేనేజరుగా బాధ్యతలు తీసుకున్న మునిచంద్రయ్యను ఆర్టీసీ ఉద్యోగులు ఘనంగా సన్మానించడంతో పాటు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా మునిచంద్రయ్య మాట్లాడుతూ...ఆర్టీసీ సంస్థ కోసం అందరూ కలిసికట్టుగా పనిచేసి డిపోని లాభాల బాటలో తీసుకు రావాలన్నారు. ప్రయాణీకులకు మెరుగైన సేవలు అందించాలని ఆయన కోరుకున్నారు.



## ప్రత్యేక ప్రతిభావంతులకు సరుకులు పంపిణీ చేసిన శ్రీకాళహస్తి హెల్పింగ్ హాండ్స్ సంస్థ

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి హెల్పింగ్ హాండ్ సంస్థ 158 వనెల దివ్యాంగులకు ఇచ్చే నెల సరుకులు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాయలసీమ కాలేజ్ అధినేత సుబ్బరామిరెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హెల్పింగ్ హాండ్స్ సభ్యులందరూ నా స్నేహితులని నాసహాయం వారికి ఎల్లవేళలా ఉంటుందని అదేవిధంగా ప్రతి సంవత్సరం ఇద్దరు పిల్లలకు హెల్పింగ్ సంస్థ ద్వారా తీసుకొని వస్తే వారికి ఫీజులో రాయితీ ఇవ్వడం జరుగుతుందని ఈ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాల్ని చాలా బాగున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు మునీర్ బాయ్ సభ్యులు గరికపాటి రమేష్ బాబు, గుమ్మల రాజేశ్వరరావు. కోళ్ల రవి, బాబా. ఫరీద్  హెల్పింగ్ హాండ్ సంస్త సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులుగా చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం..



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** ఉమ్మడి చిత్తూరు, తిరుపతి జిల్లాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులుగా నియమితులైన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జననేత జగనన్న ఆదేశాల మేరకు జిల్లా పదవులు స్వీకరించిన వారంతా కష్టపడి పోరాడాలన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గారు, జిల్లా పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి గారి నాయకత్వంలో మనమంతా ఐక్యతతో పోరాడితే పోయేది ఏమీ లేదని, పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. పార్టీలో ఎవ్వరికి ఎక్కడ ఇబ్బంది కలిగినా జిల్లా నాయకత్వం మొత్తం అక్కడకు వస్తుందని, ఆ ధైర్యంతో ప్రతి ఒక్కరు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు.గత ప్రభుత్వంలో ఏ ఇంటికి వెళ్లినా జగనన్న సంక్షేమ పథకాలు కనిపించేవని, ఇప్పుడు ఎవ్వరిని కదిలించినా సరే మేము మోసపోయామన్న మాటలు తప్ప ఇంకేమీ వినిపించడం లేదన్నారు. అంతకు ముందు పెద్దిరెడ్డి, భూమనలతో కలసి మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డిల విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** నూతన వధూవరులను జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి ఆశీర్వదించారు. రొంపిచెర్ల మండలం, గానుగచింత గ్రామపం చాయతీ, కల్లావారి పల్లికి చెందిన వైఎస్ఆర్సీపీ నాయకులు కల్లా చంద్రశేఖర్ నాయుడు కుమారుడు ఉదయ్ కుమార్ వివాహ వేడుకలకు హాజరయ్యారు. శ్రీకాళహాస్తిలోని సీసీఎం కల్యాణ మండపంలో నూతన వధూవరులు కల్లా ఉదయ్ కుమార్, జి. షర్మిల (ప్రియా) లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు సురేంద్ర నాయుడు, ఉమాపతి రెడ్డి, నాగరాజ, ప్రశాంత్ రెడ్డి, సహదేవ తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలతోనే మానసిక సంతృప్తి

### పలమనేరు పరిరక్షణ సమితి అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం పిళ్ళై



**పలమనేరు మేజర్‌న్యూస్:** సేవాకార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం వల్ల ఎంతో ఆత్మ సంతృప్తి లభిస్తుందని పలమనేరు పరిరక్షణ సమితి అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం పిళ్ళై పేర్కొన్నారు. స్థానిక ఎన్జీవో భవనం నందు ఆదివారం ఘనంగా నిర్వహించిన సంస్థ 8వ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా పలమనేరు మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... పర్యావరణ పరిరక్షణకు, ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పి పి ఎస్ సంస్థ గౌరవ అధ్యక్షులు ఆనందబాబు మాట్లాడుతూ..... పట్టణంలో నిత్యం సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రశంసలు అందుకుంటున్న పి.పి.ఎస్. కార్యవర్గాన్ని అభినందించారు. 2024-25 సంవత్సరంలో సంస్థ చేపట్టిన 35 పైగా కార్యక్రమాలను గురించి కార్యదర్శి టి.ఎల్. నరసింహులను ఆహుతులకు వివరించి మన్ననలు పొందారు. పిపిఎస్ సంస్థ ఆర్థిక నివేదికను కోశాధికారి కే.జే.సన్నిరాజు సమావేశంలో ప్రవేశపెట్టి ఆమోదం పొందారు. సమావేశంలో శ్రీపురం సీతారామయ్య, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు హరి, పట్టణ ప్రముఖులు డాక్టర్ ఆకుల గజేంద్ర ప్రసాద్, సత్య ప్రకాష్, జీలూభాయ్, ఎల్లంపల్లి నరేంద్ర తదితరులు ప్రసంగించారు. పట్టణంలో చేపట్టినటువంటి కార్యక్రమాలు అన్ని ప్రజల మన్ననలు పొందాయి. అదేవిధంగా పిపిఎస్ చేపట్టిన కార్యక్రమాలను కొనియాడారు. అనాధ శవాల తరలింపు కోసం మరొక బండి సమకూర్చుకునేందుకు కొందరు దాతలు విరాళం ప్రకటించారు.ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందించినందులకు గాను వల్లూరి సరిత భరతనాట్యం, డాక్టర్ బి.రజిని డాన్స్ అకాడమీ, వీరాధి విజయ్ కుమార్ యోగా గురువు, దేవేంద్ర నాయుడు కరాటే మాస్టర్, ఏ.ఎన్.బాలాజీ భగవద్గీత బోధకులు, రిషబ్ ఓస్వాల్ పంత్ ఆల్ ఇండియా సీఏ ఫస్ట్ ర్యాంకర్, ఎం.విజయ్ కుమార్, ఎం.నాగప్ప అను వారిని ఉత్తమ సేవ పురస్కారాలు ప్రధానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పొనుముడి, దేవరాజులు, నారాయణ, దొరస్వామి, రవీంద్రారెడ్డి, జై సింగ్, పిపిఎస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వెలమ సంక్షేమ సంఘం నూతన కమిటీ నియామకం

నాయుడుపేట , మేజర్ న్యూస్: వెలమ సంక్షేమ సంఘం నాయుడుపేట శాఖ నూతన కమిటీ ని ఆదివారం నాయుడుపేట మండలంలోని పుదూరులోని ఓ కళ్యాణ మండపంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ రంగినేని కృష్ణయ్య,వి మునస్వామి నాయుడు లు నియమితుల య్యారు. ప్రెసిడెంట్‌గా చింతకాని మధుసూదన్ రావు ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా నేలవల్లి రామచంద్ర నాయుడు, బి ముని భాస్కర్, రాధాకృష్ణమనాయుడు లు నియమితులయ్యారు.ప్రధాన కార్యదర్శులుగా పొట్లపూడి రాజేష్,చేవెళ్ల శేఖర్ నాయుడు, ట్రెజరర్‌గా నేలవల్లి ముని కృష్ణయ్య లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా పలువురు వెలమ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడారు. భావితరాల భవిత కొరకు అందరినీ కలుపుకొని వెలమ సంక్షేమ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేశారు.



## తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు అనారోగ్యంతో మృతి

**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:**
కార్వేటినగరం మండలం కృష్ణాపురం పంచాయతీ పెద్దబ్బ మందిడి (67)అనారోగ్యం మృతి చెందాడు. మృతదేహనికి మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రా యాదవ్, రాష్ట్ర రైతు కార్యనిర్వక కార్యదర్శి జనార్దన్ రాజు, బీసీ సెల్ నాయకులు రవియాదవ్, కృష్ణాపురం జలాశయం అధ్యక్షులు అన్నామలై, బూత్ కమిటీ అధ్యక్షులు సురేష్ రాజు, పట్టణ అధ్యక్షులు జగన్నాథం , సోమశేఖర్ యాదవ్, బీగాల రమేష్ సంధాని , కుమ్మర దాము , సోము ,రుక్కుబాబు సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదాయపు పన్ను మినహాయింపులు 12 లక్షలకు పెంచడం పట్ల పెన్షనర్లు ఉద్యోగసంఘాలు హర్షం



**పలమనేరు మేజర్ న్యూస్:** దేశ ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శని వారం పార్లమెంటులో 2025-2026 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఆదాయపు పన్నుమినహాయింపులకు సంబధించి సామాన్య ప్రజలకు పెన్షనర్లకు ఉద్యోగులకు మేలుచేసే విధంగా వార్షిక ఆదాయం 12 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపులు ఇవ్వడం పట్ల రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గురురాజారావు హర్షం వ్యక్తంచేశారు. దీనివల్ల రాష్ట్రం లోవున్న4 లక్షల మంది పెన్షనర్లలో80 శాతం మందికిట్యాక్స్ లబ్ధి చేకూరుతుందని తెలిపారు. కోట్లాది మంది మధ్యతరగతివ్యాపార? స్థులకు, ప్రజలకు పెన్షనర్లకు ఉద్యోగులకు ఆర్థిక బలం చేకూర్చే విధంగా నిర్ణయం తీసుకున్న దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కి రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆంధ్రప్రదేశ్ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

## మునీశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం పిచ్చటూరు రోడ్డు డిగ్రీ కాలేజ్ పక్కనే ఎన్నో సంవత్సరాలుగా శ్రీ శ్రీ శ్రీ మునేశ్వర స్వామి చెట్టు ఉండేది, భక్తులు పూజలు చేసుకునే వాళ్లు, నగర మోహన్ మనం గ్యారేజ్ అనే భక్తుడు స్వామిని ప్రతినిత్యం దర్శించుకునే వారు, ఆ భక్తుడు మనసులో ఏమనుకున్నారో ఆ స్వామిని దీక్షతో ప్రారంభించి, తను, తన స్నేహితులతో దేవుని చుట్టూ ఒక ప్రహరీ గోడ కట్టి, చుట్టూ ఆవరణంలో ఫెన్సింగ్ ఒక దేవాలయం గుర్తింపు చేశారు. ఆదివారం, సోమవారం అయితే చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామివారిని దర్శించుకుని, స్వామి మొక్కులు తీర్చుకుంటారు.ఈ కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేస్తారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆదివారం, సోమవారం స్వామివారికి భక్తులుప్రత్యేక పూజలు చేయడం చాలా సంతోషంగా ఉందని, వివిధ ప్రాంతాలు నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామిని దర్శించుకుని, నిష్టతో స్వామికి మొక్కులు తీర్చుకుంటారుని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర మోహన్, భక్తులు. తదితరులు పాల్గొన్నారు.





## కృష్ణాపురం జలాశయాన్ని పరిశీలించిన అధికారులు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలం లోని అమ్మపల్లి పంచాయతీలో ఉన్న కృష్ణాపురం జలాశయాన్ని జల వనరుల శాఖ అధికారులు ఇంచార్జ్ డీ ఈ ఈ ఈ మురళి రాజు, కృష్ణాపురం జలాశయంలో ఉన్న ఎడమకారుల కుడి కాలు ద్వారా చెరువులకు ఏ విధంగా నీటి సరఫరా అవుతున్న విషయాన్ని స్వయంగా పరిశీ లించారు. కేపి అగ్రహారం పంచాయ తీలో యాకుడక్, పరిశీలించారు. భవ నాలు అధ్వానంగా ఉన్న వాటిని మరమ్మతులు చేపట్టాలని, విద్యుత్ సరఫరా లేని సమయంలో జనరేటర్ మరమ్మతులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కృష్ణాపురం జలాశయం అధ్యక్షులు అన్నామలై, మాజీ అధ్యక్షులు సూర్యనారాయణ రెడ్డి, జే ఈ రాజీవ్ భా స్కర్, రవిప్రకాష్, వర్క్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, నాయకులు రమేష్, సురేష్ అధికారులు పాల్గొన్నారు.

## నేనేరమ్మకు పూజలు, తులాభారం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని డీ ఎం పురం పంచాయతీ, పాత డేరా కండ్రిగ నేనేరమ్మ గుంట వద్ద వెలిసిన నైనేరమ్మ ఆలయంలో పాత డేరా కండ్రిగ గ్రామ వాస్తవ్యులు సురేష్ వారి సతీమణి జానకి ఘనంగా నేనే రమ్మకు పూజ చేసి వారి మొక్కులు తీర్చుకున్నారు. భాస్కర్ కుమారిల సుపుత్రుడు కొలత్తూరు నిహిత్ సాయి ని అతని మేనత్త జానకి తమ్ముడు ఏకాంబరం నైనేరమ్మ దేవస్థానం నందు ఘనంగా పూజ నిర్వహించి అనంతరం ఆలయం వద్ద తులాభారం వేసి అమ్మవారి మొక్కులను తీర్చుకున్నారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బి ఆనంద్ మరియు కొలత్తూరు సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు, గ్రామ యువత భక్తులు పాల్గొన్నారు.

## కృపాలక్ష్మికి అభినందనలు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కృపా లక్ష్మికి జీడీ నెల్లూరు వైసీపీ మహిళా అధ్యక్షురాలు రాధికా పురంధర్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఆదివారం కృపాలక్ష్మిని కలిసి గంగాధర్ నెల్లూరు నియోజకవర్గానికి వైసీపీ మహిళా అధ్యక్షురాలుగా నియమించినందుకు అభినందనలు తెలి పారు. అనంతరం కృపా లక్ష్మిని సన్మానించి సత్కరించారు. కార్యక్రమంలో పెరుమాళ్ళపల్లి ఎంపీటీసీ తోకల మురళి రెడ్డి, మాజీ సర్పంచులు బత్తల చిరంజీవి రెడ్డి, పేట రమేష్ రెడ్డి, వైసీపీ నాయకులు పుత్తూరు భాస్కర్ రెడ్డి, మోహన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నిరక్షరాసులకు పుస్తకాలు పంపిణి



**పెళ్లకూరు మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వయోజన విద్యాశాఖ, సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యులు డా. నెలవల విజయ్ శ్రీ ఆదేశాలు మేరకు మండలంలోని పెళ్లకూరు గ్రామం నందు నిరక్షరాస్యులకు అక్షర వెలుగు సంక్షిప్త వాచకం పుస్తకాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తడగల వాణి, స్థానిక నాయకులు నూతలపాటి ప్రసాద్ నాయుడు, కన్నలి వాసు తదితరులు పాల్గొన్నారు.

## దిగ్విజయంగా దళిత సత్ర సాధన సభ

**ఐరాల, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం చంద్రప్రభ ఉభయ దారులు అందరూ కలిసి ఆదివారం దళిత సత్ర సాధన కొరకు అగరంపల్లి హైస్కూల్ మైదానం నందు బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ బహిరంగ సభలో 14 గ్రామాల దళిత ఉభయదారులందరూ, గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. దాదాపు 30 సంవత్సరాలుగా పరిష్కారం కానీ సమస్యని స్థానిక శాసనసభ్యులు ప్రత్యేక చొరవతో ఇప్పుడు పరిష్కార దిశగా అడుగులు వేయబోతున్నారని దానికి ఉభయదారులందరూ ఎమ్మెల్యే గారికి ధన్యవాదాలు తెలియజేశారు. అతి త్వరలో కాణిపాకం లో దళిత సత్రం ఏర్పాటు జరుగుతుందని కార్యక్రమాలు నిర్వహికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో 14 గ్రామాల చంద్రప్రభ వాహన ఉభయదారులు, గ్రామ పెద్దలు, నాయకులు, గ్రామస్తులు, మహిళలు, యూత్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాకారుల బృందం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



# అర్హులైన దివ్యాంగులకు రూ.15 పెన్షన్ మంజూరు చేయాలి

**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** అర్హులైన దివ్యాంగులకు ప్రభుత్వం రూ. 15 వేలు పెన్షన్ మంజూరు చేయాలని దివ్యాంగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్. ఇర్షాద్ తెలిపారు. మండలంలోని రొంపిచెర్ల



గ్రామపంచాయతీ, శ్రీరాములవారి గుడివీధిలో నివాసం వుంటూ ప్రమాదవశాత్తూ గాయపడి మంచానికి పరిమితమైన బండి రామయ్య భార్య బండి రమాదేవి, అలాగే మాజిద్ భార్య గులాబ్ జాన్ లను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హత వున్నా ప్రభుత్వం నుండి రూ.15 వేల పెన్షన్ చాలా మందికి రావడం లేదని అన్నారు. ప్రభుత్వం అర్హులకు రూ. 15 పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. వారికి రూ.6వేలు పెన్షన్ వస్తోందని అన్నారు. కుటుంబ పోషణ కష్టం గా మారుతోందని రూ.15 వేలు పెన్షన్ మంజూరు అయ్యేలా చేయాలని దివ్యాంగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కు తెలిపారు. వారి వికలాంగుల సర్టిఫికెట్, వారి ధ్రువీకరణ పత్రాల నకలు తీసుకొని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళుతామని అన్నారు. వారికి రూ.15 వేలు పెన్షన్ మంజూరు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం మండల ఉపాధ్యక్షుడు మహ్మదలీ, దివ్యాంగుల సంఘం సభ్యులు అబ్దుల్ రెహమాన్, దిలీప్, బావాజాన్, ఆనంద రాజు తదితరులు పాల్గొన్నారు.

## దేవయ్య సేవలు ఆదర్శనీయం

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయుడిగాను, సంఘ నాయకుడిగా వివిధ హోదాల్లో పనిచేసిన దేవయ్య సేవలు నేటితరం ఉపాధ్యాయులకు ఆదర్శనీయమని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) రాష్ట్ర నేత గాజుల నాగేశ్వరరావు పేర్కొన్నారు. కార్వేటి నగరం మండలం ఆర్ కె వి పేట జడ్పి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న దేవయ్య ఉద్యోగవిరమణ సన్మాన కార్యక్రమం ఆదివారం ఆ పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ కుమారి అధ్యక్షతనజరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న గాజుల నాగేశ్వరరావు మాట్లాడుతూ భగవంతుని కన్నా గురువేమిన్న అని ప్రస్తుతించిన మహాకవి కబీర్దాస్ మాటలను వివరించి భగవంతుని గురించి జ్ఞానోదయం కల్పించింది మొదట వ్యక్తి గురువు అని గురువు గొప్పతనాన్ని తెలియజేశారు. భావిభారత నిర్మాతలైనఉపాధ్యాయులు సామాజిక స్పృహ కలిగి ఉండాలని అన్నారు. ఉపాధ్యాయుడిగా, సంఘ నాయకుడిగా దేవయ్య సేవలను వక్తలు కొనియాడారు. దాతల సహకారంతో తాను పని చేసిన చోట విద్యార్థులకు విద్యా సామాగ్రి,పాఠశాలలకు మౌలిక వసతులు కల్పనలో కీలక పాత్ర పోషించారన్నారు. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి విజయకుమార్ మాట్లాడుతూ దేవయ్య వృత్తి పట్ల అంకిత భావం క్రమశిక్షణ కలిగిన వ్యక్తి అని ప్రశంసించారు. స్థానిక సర్పంచ్ దివ్య మాట్లాడుతూ పాఠశాలలో జరిగే అన్ని కార్యక్రమాలను చురుకుగా నిర్వహించే వారు అని కొనియా దారు. పాఠశాల కమిటీ చైర్మన్ సాంబశివాచారి మాట్లాడుతూ విద్యార్థులకు,



తల్లిదండ్రులకు కుటుంబ పెద్దగా స్నేహితుడిగా మార్గదర్శకుడిగా ఆయన సేవలు మరువలేము అన్నారు. సన్మాన కార్యక్రమంలో పాలసముద్రం, ఎస్ ఆర్ పురం, పుత్తూరు వివిధ మండలాల నుండి ఉపాధ్యాయులు వివిధ ఉపాధ్యాయ సంఘ నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొని దుస్సాలువలతో జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర కార్యదర్శి అరగొండహేమచంద్ర రెడ్డి జిల్లా అధ్యక్ష, ప్రధాన, ఆర్థిక కార్యదర్శి మదన్మోహన్ రెడ్డి, బోడె మోహన్, యువరాజు, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ నాయుడు,ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కిరణ్, పి ఆర్ టి యు గురుమూర్తి, డైట్ లెక్చరర్ చంగల్ రాజు ,జిల్లా మాజీ నాయకులు సహదేవ నాయుడు దేవరాజుల రెడ్డి, నాయకులు ఆటుకారు చంద్ర, గిరిబాబు, గురవయ్య, నాగేంద్ర రాజు కార్తికేయలు,పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేష్ గుర్రప్ప సెల్వం గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకోండి

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని బిసి. కాపు(బలిజ), ఈబిసి.కమ్మ,రెడ్డి, బ్రాహ్మణ,వైశ్య,క్షత్రియ కులాలకు చెందిన లబ్దిదారులు గ్రామ సచివాలయాల ద్వారా వివిధ కార్పొరేషన్ ల ద్వారా స్వయం సహాయక రుణాలకు చిత్తూరు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దరఖాస్తులు చేసుకోవాలని పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా సంబంధిత సచివాలయాలలో కుల ధ్రువీకరణ, రేషన్‌కార్డ్, ఆధార్‌కార్డ్, రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్ ద్వారా సబ్సిడీతో కూడిన స్వయం సహాయక రుణాలకు అర్హత కలిగిన నిరుద్యోగులు దరఖాస్తులు చేసుకోవాల న్నారు. ఇండియన్ బ్యాంకు కల్లుపల్లి, రాయలపేట, సప్తగిరి గ్రామీణ బ్యాంక్, శంకర్రాయలపేట, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పుంగనూరు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పెద్దపంజాణి, బ్యాంకుల పరిధిలో వివిధ కార్పొరేషన్స్ ద్వారా ఈ ఆర్థిక సంవత్సరానికి 80 యూనిట్స్ సబ్సిడీ రుణాలు మంజూరు అయినట్లు ఎంపీడీవో తెలిపారు. ఫిబ్రవరి 7వ తేదీలోగా ఆన్ లైన్ లో ఓబిఎంఎంఎస్ పోర్టల్ లో ద్వారా అర్హులైన వారు బ్యాంకు వారిగా టార్గెట్ మేరకు అర్హతలను అనుసరించి దరఖాస్తులు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు సహా దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా మండలానికి మంజూరు కాబడిన సబ్సిడీ రుణాల వివరాలు ఆయా సచివాలయాలలో లభిస్తాయని డిజిటల్ అసిస్టెంట్స్ ద్వారా ఆన్లైన్లో అభ్యర్థుల దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. బీసీ, రెడ్డి, బ్రాహ్మణ, క్షత్రియ, కమ్మ, వైశ్య, ఈ బీసీలకు ఏడు కార్పొరేషన్ వారికి వయోపరిమితి 21 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వరకు ఉంటుందని, కాపు కార్పొరేషన్ రుణాలకు వయోపరిమితి 21 సంవత్సరాలు నుండి 50 సంవత్సరాల వరకు ఉంటుందని తెలిపారు. 1,2,3,4 స్లాబ్ విధానంలో యూనిట్ కాస్టును అనుసరించి పరిమితి మేరకు 50 శాతానికి సబ్సిడీ ఉంటుందని అయినా పేర్కొన్నారు.



## ఘనంగా పూతలపట్టు ఐటిడిపి ప్రధాన కార్యదర్శి జన్మదిన వేడుకలు

ఐరాల, మేజర్ న్యూస్: పూతలపట్టు నియోజకవర్గం ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి ప్రమోద్ జన్మదిన వేడుకలు స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ , జనసేన నాయకులు ఎం మహేష్ స్వేరో ఆధ్వర్యంలో కాణిపాకం లో ఘనంగా జరిగాయి. ఎన్నికల ముందు నుండి పూతలపట్టు నియోజకవర్గంలో టిడిపి విజయానికి అలుపెరుగని కృషి చేసి విశిష్ట సేవలు అందించిన ప్రమోద్ కృషిని శాసనసభ్యులు మురళీమోహన్ గారు ప్రత్యేకంగా అభినందించారు. తెలుగుదేశం పార్టీకి విశిష్టంగా ప్రచారం రావడానికి ఐటీడీపీ చాలా కీలకమని అందులో పూతలపట్టు నియోజకవర్గం లో కమిటెడ్ మరియు కీలక వ్యక్తి ప్రమోద్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాణిపాక మాజీ సర్పంచ్ మధుసూదన్, ఐటిడిపి అధ్యక్షులు సొప్ప నాని,సతీష్,యువరాజ్,అజిత్, బాలు, శ్రీకాంత్,జయచంద్ర,తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దిరెడ్డి నీ ఆగడాలు ఇక సాగవు..

# అక్రమస్తులపై చర్యలు తీసుకుంటాం

### జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోని సోమల మండలంలో జనంలోకి జనసేన బహిరంగ సభలో పాల్గొన్న జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబు మాట్లాడుతూ పెద్దిరెడ్డి నీ ఆగడాలు ఇక సాగవు అన్నారు సాండు మైనింగ్ మద్యం మదనపల్లి ఫైల్స్ దగ్నం అన్ని నీ కనుసనల్లో జరిగాయని రైతులు పాలను నువ్వు నిర్ణయించిన ధరలకే నీ డైరీకి వేయాలని రైతులను ఇబ్బంది పెట్టావనిపెద్దిరెడ్డి పుంగునూరు నియోజకవర్గంలో నీ ఆటలు ఇక సాగవు నీ అక్రమస్తులపై ఎన్డీఏ ప్రభుత్వంచర్యలు తీసుకుంటుందన్నారు. జనసేన నాయకుడు వేణుగోపాల్ రెడ్డి ప్రతి పల్లె ప్రతి మండలం తిరుగుతున్నాడు ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాల రూపకల్పనకు ఆయన తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నాడు అన్నారు ఈ కార్యక్రమంలో చైర్మన్ అజయ్ కుమార్ మాట్లాడుతూ పెదిరెడ్డి అక్రమాస్తులపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పుంగునూరు నియోజకవర్గ ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జనసేన నేత వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మా నేత డిప్యూటీ సీఎంకొణిదల పవన్ కళ్యాణ్ నిస్వార్థ రాజకీయాలకు తెర లేపారని గ్రామీణ ప్రజలకు మౌలిక సదుపాయాల రూపకల్పనకు జనసేన ప్రభుత్వం తమ వంతు కృషి చేస్తుందన్నారు ఎన్డీఏ ప్రభుత్వంలో ప్రజలకు అందాల్సిన అన్ని పథకాలు అవినీతికి తావు లేకుండా అందుతాయి అన్నారు ఈ కార్యక్రమంలో తిరుపతి ఎమ్మెల్యే శ్రీనివాసులు, ఉమ్మడి జిల్లా సమన్వయకర్త పసుపులేటి హరి ప్రసాద్ పగడాల రమణ పిఓపి చిన్న రాయల్ పుంగునూరుమండల జనసేన అధ్యక్షుడు విరుపాక్షి, శివకుమార్ రెడ్డి, కవిత, నరేష్ రాయల్, బాలాజీ నాయక్ హరి నాయక్ పెద్ద సంఖ్యలో జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రథసప్తమికి ఉద్యోగులు సమష్టిగా, ప్రణాళికాబద్ధంగా సేవలు అందించాలి

### టీటీడీ ఈఓ జె.శ్యామల రావు

**తిరుమల, మేజర్‌న్యూస్:** రథసప్తమికి వచ్చే భక్తులకు ఉద్యోగులు సమిష్టిగా, ప్రణాళికాబద్ధంగా సేవలు అందించాలని టిటిడి ఈవో జె శ్యామల రావు కోరారు. తిరుమల ఆస్థాన మండపంలో భక్తులకు సేవలందించేందుకు ఏర్పాటు చేసిన అధికారులు, సిబ్బందిలతో ఆదివారం సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈఓ, టీటీడీ అదనపు ఈవో, టీటీడీ జేఈవో, ఇంఛార్జి సివిఎస్వో, తిరుపతి ఎస్పీ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, రథసప్తమి రోజున గ్యాలరీల లో భక్తులకు అందించే సేవలపై ముందస్తుగా క్షేత్రస్థాయిలో కార్యాచరణ సిద్ధం చేసుకుని సమిష్టిగా విధులు నిర్వర్తించాలని కోరారు. ప్రతి గ్యాలరీకి ఇంఛార్జితో పాటు , అన్ని శాఖల విభాగాల అధికారులకు బాధ్యతలను అప్పగించామన్నారు. పోలీసులు, విజిలెన్స్ శాఖలతో సమన్వయం చేసుకోవాలని, ప్రతి ఉద్యోగి కూడా సంబంధిత విభాగాలతో ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించేలా వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్నదానం, పోలీసు, విజిలెన్స్, ఇంజనీరింగ్, వైద్య, ఆరోగ్య, శానిటేషన్ తదితర శాఖల అధికారులు, సిబ్బంది ఉమ్మడి కార్యాచరణతో సేవలు అందించాలని కోరారు. ఉన్నత ప్రమాణాలతో శానిటేషన్ సేవలు అందించాలని సూచించారు. అత్యవసర విభాగాల్లో పనిచేసే అధికారులు, సిబ్బంది మరింత బాధ్యతాయుతంగా, అప్రమత్తంగా పనిచేయాలని కోరారు. చేయాల్సిన, చేయకూడని పనుల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఉద్యోగులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా భక్తులకు సేవలు అందించాలన్నారు. చక్రస్నానం రోజున ఉద్యోగులు తమకు అప్పగించిన ప్రాంతాల్లో విధులను నిర్వర్తించాలని కోరారు. నాలుగు మాడ వీధుల్లో దాదాపు 200 గ్యాలరీలు, 66 అన్నదాన కౌంటర్లు, 351 టాయిలెట్లు ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా రథసప్తమికి 3,500 మంది శ్రీవారి సేవకులు సేవలు అందిస్తారన్నారు. ఈ సమావేశంలో అదనపు ఈఓ వెంకయ్యచౌదరి మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో చర్చించి సూక్ష్మ, స్థూల స్థాయిలలో సంబంధిత స్కిల్డ్, అన్ స్కిల్డ్ సిబ్బందిని నియమించకుని మరింత అప్రమత్తంగా అమలు చేసినప్పుడే ఎలాంటి కార్యక్రమాలు అయినా విజయవంతం అవుతాయన్నారు. గ్యాలరీలలో



నియమితులైన అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా తాము అందిస్తున్న విధులు, బాధ్యతలను భక్తులకు తెలియజేస్తే ఎలాంటి సమస్యలు రావన్నారు. ఏదైనా సమస్యలు వస్తే తక్షణం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. గత బ్రహ్మోత్సవాల్లో, వైకుంఠ ఏకాదశి సందర్భంగా అందించిన స్ఫూర్తితోనే సేవలు అందించాలని కోరారు. రథసప్తమి సందర్భంగా వాహనానికి వాహనానికి మధ్య సమయంలో శానిటేషన్ కు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని కోరారు. తిరుపతి ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ, టిటిడి ఉద్యోగులు, పోలీసు, విజిలెన్స్ ఉద్యోగులు సమన్వయంతో పనిచేసేలా కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. సమాచారాన్ని ఎప్పటికప్పుడు సరైన పద్ధతిలో, సమయానుసారంగా అందించేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఇంఛార్జి సివిఎస్వో మణికంఠ చందోలు మాట్లాడుతూ, మాడ వీధుల్లో, గ్యాలరీలలో అత్యవసర పరిస్థితి తలెత్తితే అగ్నిమాపక, మెడికల్ టీంలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఈ సమావేశంలో టిటిడి అధికారులు, పోలీస్, విజిలెన్స్, శ్రీవారి సేవకులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సమావేశంలో టిటిడి జేఈవో వీరబ్రహ్మం, ఎఫ్ఏ అండ్ సీఏవో బాలాజీ, సీఈ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మేఘ నిర్లక్ష్యం వీడాలి

### దెబ్బ తింటున్న ప్రజల ఆరోగ్యం... గుంటలు తేలిన రహదారి
### రూ.70 లక్షలతో మరమ్మతులు నిరుపయోగం

**గూడూరు, మేజర్‌న్యూస్:** నిత్యం వందలాది టిప్పర్లు రాక పోకలతో మండల ప్రధాన రహదారి చిద్రమై పోతున్నా గుత్తేదారు మేఘ నిర్లక్ష్యం వీడక... కన్నీళు వస్తున్నా నీళ్లు చిలకరిస్తూ పబ్బం గడుకుంటున్న వైనంపై ప్రజల ఆగ్రహం. ఆదివారం చిల్లకూరు మండలం చేడిమాల గ్రామం వద్ద గ్రామస్తులు ఆగ్రహంతో మేఘ టిప్పర్లను నిలిపి వేశారు. మండల పరిధిలోని వరగలి క్రాస్ రోడ్డు నుంచి కృష్ణపట్నం పోర్టుకు నిర్మిస్తున్న నాలుగు వరుసల రహదారి నిర్మాణం గుత్తేదారు మేఘ కనీస జాగ్రత్తలు పాటించక పోవడంపై ఆందోళన నెలకొంది. ఇప్పటికే వీరి లారీల కారణంగా పలు ప్రమాదాలు చోటు చేసుకుని కొందరు క్షతగాత్రులుగా, మరి కొందరు మృత్యువాత పడ్డారు. అయితే గుత్తేదారు మేఘలో మాత్రం ఎటువంటి మార్పు లేక పోగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. రెండు సంవత్సరాలుగా మండల ప్రధాన రహదారిని వినియోగించుకుంటున్న గుత్తేదారు రహదారిపై కంటి తుడుపు చర్యలుగా నీళ్లు చల్లడం తప్ప ఎటువంటి మెరుగైన చర్యలు తీసుకోక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దాదాపు 70లక్షల రూపాయలతో ప్రధాన రహదారిపై గుంటలు పూడ్చే పనులు చేపట్టగా వీరి భారీ టిప్పర్ల కారణంగా పని మూణ్ణాళ్ల ముచ్చటగానే మారింది. అంతకు మునుపు వరకు ప్రజలు ఆందోళన చేసినపుడల్లా ప్రాజెక్ట్ పరిధిలో రహదారి బాగోగులు తామే చూస్తామని బింకాలు పలికిన మేఘ కనీస చర్యలు తీసుకోక పోవడం విశేషం. వరగలి క్రాస్ రోడ్డు నుంచి చింతవరం వరకు ప్రయాణం నరకమంటే అతిశయోక్తి కాదు. గ్రామాల వద్ద దుమ్ము లేస్తుందని నీళ్లు చల్లే గుత్తేదారులు ఆ నీళ్ల కారణంగా మారుతున్న గుంటలను వదిలేయడంతో వాహన దారులు పడుతున్న అవస్థలు వర్ణణా తీతం. ద్విచక్ర వాహనాలపై ఈ మార్గంలో ప్రయాణించే ప్రజలు అక్కడ నుంచి వరగలి రోడ్డు వచ్చేసరికి పూర్తిగా దుమ్ము కొట్టి బట్టలు, శరీరం గుల్లగా మారుతుంది. రెండు సంవత్సరాలుగా ఈ రహదారి కారణంగా ఊపిరితిత్తుల వ్యాధిగ్రస్తులుగా, ఎముకలు, కీళ్ల వ్యాధుల బారిన పడ్డ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దాదాపు వేయి కోట్ల రూపాయల ప్రాజెక్ట్ అయినా తమ పరిధిలోని గ్రామల్లో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ఖనిజ సంపద కొల్లగొట్టడం తప్ప సామాజిక బాధ్యత చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఎవరైనా ప్రజలు ప్రశ్నించినా ప్రభుత్వ పని చేస్తున్నామంటూ ఏదో ఊరకే ప్రజా సేవ చేస్తున్నట్లు బిల్డప్ చేస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం నుంచి అన్ని విధాల నిధులు తీసుకుంటూ ప్రభుత్వానికే పంగనామాలు పెడుతున్నా అధికా రులు మామూళ్ల మత్తులో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నట్లు ఆరోపిస్తు న్నారు. నిత్యం వందలాది లారీలు రాకపోకలు సాగిస్తూ మండల ప్రధాన రహదారితోపాటు వాహనదారులు, ఆయా గ్రామల ప్రజలారోగ్యం, ప్రాణాలతో చెలగాటం ఆడుతూ నల్ల అద్దాల మాటున ప్రయా ణం చేస్తున్న అధికారులు, గుత్తేదారు ప్రతినిధులు పరిస్థితుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇకనైనా అధికారులు మేఘ కారణంగా దెబ్బ తిన్న రహదారి మరమ్మతులను చేయించడంతో పాటు దుమ్ము లేవకుండా నీళ్లు చల్లడం కాకుండా పూర్తిగా తారు రోడ్డు వేయాలని కోరుతున్నారు.





జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

| కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232 | ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116 |
|---|---|